## నెల్లూరు సంగతులు

# దొంగతనంలో 'దొర' తనం

వందేళ్లకు పైగా చరిత్ర గలిగిన నెల్లూరు మునిసిపాలిటి, కార్పొరేషన్‌గా మారిన తర్వాత గతంలో ఎప్పుడు జరగని ఘాతుక సంఘటన ఇటీవల జరిగింది. అయితే పెద్ద స్థాయి వ్యక్తుల ప్రమేయంతో ఈ వ్యవహారానికి మసిపూసి మారేడు కాయ చేశారు. మునిసిపల్ మాజీ కౌన్సిలర్ భర్త ఒకరు గత కొన్నేళ్లుగా మునిసిపాలిటీలో కాంట్రాక్టర్‌గా పలు పనులు చేసేవాడు. ఆయనకు రావాల్సిన బిల్లుల విషయంలో కమి

**కార్పొరేషన్‌లోనూ అదే తంతు**

షనర్‌తో గతవారం తకరారు పడ్డాడట. వెనువెంటనే కమిషనర్ గది నుంచి వెలుపలికి వచ్చి ప్రక్కనే వుండే షరాబు గదిలో దూరి అక్కడ వసూలై వుండిన ఒకటిన్నర లక్షల రూపాయల సొమ్ము ఎత్తుకెళ్లి పోయాడట. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు వంటివేవి చోటు చేసుకోకుండా, తిరిగి ఆ కాంట్రాక్టర్ డబ్బులు కార్పొరేషన్‌లో జమ చేయకుండానే పెద్దలు అదేదో లెక్కలో సర్దుబాటు చేసేశారు. నెల్లూరు కార్పొరేషన్ అయ్యాక ఇటువంటి సంఘటన జరగడం, దాన్ని కప్పిపెట్టడం దారుణం.

# టపాసుల్లో కోటి 'ధాం'

నెల్లూరు నగరంలో ఈ యేడాది దీపావళి రోజున సుమారు కోటి రూపాయల విలువ చేసే టపాకాయలు కాల్చినట్లు సేల్‌ట్యాక్స్ అధికారుల లెక్కలు చెబుతున్నాయి. అంటే సుమారు కోటి రూపాయల్ని నిప్పంటించి బూడిద చేసినట్లే లెక్క. నెల్లూరు రూరల్ మండలం అల్లీపురం, ముత్తుకూరు రోడ్డులో ఐదు హోల్‌సేల్ దుకాణాలు ఏర్పాటు చేశారు. ఒక్కొక్క దుకాణంలో 20 నుంచి 30 లక్షల రూపాయల వ్యాపారం జరిగింది. ఇవి కాకుండా పట్టణంలో చిన్న చిన్న దుకాణాలు సుమారు వెయ్యికి పైగానే వుంటాయి. ఎంత వర్షం వున్నా ప్రజలు టపాకాయలు మాత్రం వేల రూపాయలకు కొనుగోలు చేసి కాల్చారు. వర్షాలు లేకుంటే ఈ వ్యాపారం యింకా పెరిగి వుండేదని వ్యాపారస్తులు చెబు

తొరవ 11వ పేజీలో



రంజాన్ పండుగను పురస్కరించుకొని బారాషహీద్ దర్గా వద్ద వున్న ఈద్గా వద్దకు ముస్లింలకు శుభాకాంక్షలు తెలియజేయను తరలి వెళ్తున్న ఎమ్మెల్యే వివేకానందరెడ్డి, ఎస్పీ శివధర్‌రెడ్డి.

# ఇదిగో డబ్బు! అదిగో డిగ్రీ

హిందీ విద్యకు ప్రాధాన్యత పెరిగే కొద్దీ అనుమతి లేని విద్యా సంస్థలు నెల్లూరులో పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. ఎలాంటి అనుమతి లేకున్నా తమకు ఫలానా యూనివర్శిటీల అనుమతులున్నాయంటూ విద్యార్థుల నుంచి వేల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నారు. పరీక్షలకు హాజరైతే చాలు సర్టిఫికెట్లు ఇస్తామంటూ నిరుద్యోగ యువతకు మాయమాటలు చెప్పి మభ్యపెడుతూ అడ్మిషన్లు యదేచ్ఛగా ఇస్తున్నారు. ప్రస్తుతం తెలుగు, హిందీ ఉపాధ్యాయ నియామకాలలో సులువుగా ఉద్యోగం లభిస్తుండడంతో డిగ్రీలు చేసిన నిరుద్యోగ యువత ఈ కోర్సుల్లో చేరేందుకు పెద్ద సంఖ్యలో ముందుకు వస్తున్నారు. కొన్ని సంస్థలు గుర్తింపు పొందిన యూనివర్శిటీల అనుమతితో నడుస్తున్నప్పటికీ, మరికొన్ని మాత్రం బోగస్ బోర్డులు పెట్టుకొని ధనార్జనే ధ్యేయంగా విద్యార్థులకు కుచ్చు టోపి పెడుతున్నాయి. జిల్లాలో ఇటువంటి సంస్థలు పెద్ద సంఖ్యలో వుండటం విశేషం. అద్దెకు ఇళ్లు తీసుకోవడం, ఏదో ఒక యూనివర్శిటీ పేరుతో బోర్డుపెట్టి ఐదు నుంచి 10వేల రూపాయల వరకు ఫీజులు వసూలు చేస్తున్నారు. పరీక్షలు

**చదువులా? చట్టుబండలా?**

తొరవ 11వ పేజీలో

# చేపల మార్కెట్‌లో కబ్జా

నెల్లూరు నగర నడిబొడ్డులోని చేపల మార్కెట్‌లో స్థలాన్ని కొందరు అక్రమంగా ఆక్రమించేసి రాత్రికి రాత్రే కొట్లు నిర్మించారు. ఒక్కొక్క కొట్టును నెలకు 15 వందల రూపాయలకు బాడుగకు ఇచ్చారు. రాజకీయ పలుకుబడి, రౌడీయిజం, పలువురి అండదండలు వుండటంతో అక్రమంగా మార్కెట్ స్థలంలో కొట్లు నిర్మిస్తున్నా సంబంధిత అధికారులు చూస్తూ వుండిపోయారు. జిల్లా కలెక్టర్ రాజేశేఖర్ భూకబ్జాలపై

**కప్పిపెట్టిన అధికారులు**

ప్రత్యేక నిఘా పెట్టి వున్నారు. అయినా నగర నడిబొడ్డులో లక్షల రూపాయల విలువ చేసే మార్కెట్ స్థలాన్ని ఆక్రమించుకొని కొట్లు కట్టేస్తున్నా ఆయన దృష్టికి వెళ్లక పోవడం విచారకరం. మార్కెట్‌లో కొంతమంది వ్యాపారస్తులు, నగర పాలక సంస్థకు చెల్లించాల్సిన అద్దెలు కూడా సక్రమంగా చెల్లించడం లేదు. కొందరు నగర పాలక సంస్థకు పైసా చెల్లించకుండా యేళ్ల తరబడి చేపలు, మాంసం దుకాణాలు

తొరవ 11వ పేజీలో

# డాగ్ స్క్వాడ్ వచ్చేనా?

నెల్లూరులో డాగ్ స్క్వాడ్ లేని కారణంగా పలు కేసుల వెనుక దాగిన మిస్టరీ వీడడం లేదు. ముఖ్యంగా దోపిడీలు, దొంగతనాలు, హత్య కేసుల దర్యాప్తు డాగ్ స్క్వాడ్ లేని కారణంగా మందకొడిగా నడుస్తున్నాయి. ఐదేళ్ల కిందట డిజిపి దొర నెల్లూరుకు వచ్చినప్పుడు త్వరలోనే ఇక్కడ డాగ్ స్క్వాడ్ ఏర్పాటు చేస్తామన్నారు. కాని ప్రభుత్వాలు మారినా నెల్లూరులో మాత్రం డాగ్ స్క్వాడ్ ఏర్పాటు కాలేదు. డాగ్ స్క్వాడ్ లేని కారణంగా ఏదైనా నేరం జరిగినప్పుడు పోలీసు జాగిలాలు విజయవాడ నుంచి సంఘటన స్థలానికి రావడానికి రెండు రోజులు పడుతుంది. జాగిలాలు వచ్చేలోపు నేరస్తులు పరారై పోవడం, మృతదేహాలు కుళ్లిపోవడం, సంఘటన స్థలంలో ఆధారాలు చెదరిపోవడం వంటివి జరుగుతున్నాయి.

తొరవ 11వ పేజీలో




13.01.1931 - 19.11.2003

కీ.శే. సిద్దారెడ్డి వెంకటరామరెడ్డి గారు

ప్రథమ వర్ధంతి

సిద్దారెడ్డి వెంకటరామరెడ్డి గారు

మమ్ము వీడి 19-11-2004తేదికి సంవత్సరం గడిచినా,
అనుక్షణం వారి జ్ఞాపకాలు మా హృదయాలలో ధ్వనిస్తూనే వున్నాయి.
వారు మాపై చూపించిన అభిమానానికి సదా కృతజ్ఞులం.
వారి ఆత్మకు శాంతిని కలుగజేయమని భగవంతుని ప్రార్థిస్తూ...

...కుటుంబ సభ్యులు

